# ఓటింగ్‌కు పోటెత్తిన ఓటర్లు

నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. యువ ఓటర్లు భారీగా తరలివచ్చి ఓటును సద్వినియోగం చేసుకున్నారు. ఉండవెల్లి మండలంలోని 87 శాతం పోలింగ్ నమోదైంది. మారమునగాల-2లో ఈవీఎం పని చేయకపోవడంతో ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లు క్యూలైన్‌లో నిలిచి ఉన్నారు. అధికారులు ఈవీఎంలను సరి చేసి తిరిగి పోలింగ్‌ను ప్రారంభిచారు. అయిజమండలంలో డీఎస్పీ లింగయ్య మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. ఇటిక్యాల మండలంలో అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. రాజోళి మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించారు. మానవపాడులో మండలంలోని అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కాగా అమరవాయి గ్రామంలో ఓటింగ్ ప్రారంభానికి ముందే ఈవీఎం మొరాయించడంతో గంటపాటు ఓటింగ్ నిలిచిపోయింది. చిన్న పోతులపాడు గ్రామంలో ఒకటే

పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడంతో సమయం గడిచిన తరువాత గంట పాటు ఓటింగ్ కొనసాగింది. మండలంలో మొత్తం 82 శాతం పోలింగ్ అయినట్లు అధికారులు తెలిపారు. **- నమస్తే నెట్‌వర్క్**


రాజోళిలో భారీగా పాల్గొన్న ఓటర్లు


చెన్నిపాడులో పోలింగ్‌కు వృద్ధురాలిని తీసుకెళ్తున్న దృశ్యం


అలంపూర్ : ప్రాగటూర్‌లో పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఉన్న మహిళలు


అలంపూర్ చౌరస్తాలో తనిఖీలు చేస్తున్న పోలీసులు


రాజోళిలో తల్లి ఓటు వేసేందుకు వాహనంపై తీసుకువచ్చి కొడుకు


మానవపాడులో ఓటు హక్కు వినియోగించుకున్న మహిళలు


అలంపూర్‌లో ఓటును వినియోగించుకున్న సీనియర్ సిటిజన్లు


అలంపూర్‌లో పోలింగ్‌కు వృద్ధురాలిని తీసుకెళ్తున్న వలంటీర్లు


నక్కలపల్లె కేంద్రంలో ఓటు వినియోగించుటకు క్యూలైన్‌లో వేచి ఉన్న ఓటర్లు


అయిజలో 87వ పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన మహిళా ఓటర్లు


మామిడి తోరణాలతో అలంకరించిన పోలింగ్ స్టేషన్


ఎర్రవల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ సక్రియనాయక్


కొండేర్ గ్రామంలో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్‌కేంద్రం

## పోలీసుల అదుపులో బీజేపీ కార్యకర్త

గద్వాలటౌన్, నవంబర్ 30 : ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా బీజేపీ కార్యకర్తలు వ్యవహ రించిన ఘటన జిల్లా కేంద్రంలోని 246 బూత్‌లో చోటు చేసుకున్నది. వివరాల్లో వెలితే 246బూత్‌లో కారుకే ఆధిపత్యం సాగుతుండడంతో కాంగ్రెస్,బీజేపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఏకంగా ఓటింగ్ వద్దకు వెల్లి బీజేపీకే ఓటు వేయాలని ఆ పార్టీ కార్యకర్త ప్రచారం నిర్వహించాడు. గమనించిన బీఆర్ఎస్ ఏజెంట్ అడ్డుకుని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. బీజేపీ కార్యకర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ప్రలోభాలకు గురిచేసిన కాంగ్రెస్

గద్వాల అర్బన్, నవంబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం అర్థరాత్రి జిల్లా కేంద్రంలో ఆయా వార్డులలోని ప్రజలను కాంగ్రెస్ నాయకులు ప్రలోభాలకు గురి చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు నాయకులను పట్టుకొని అదుపులోకి తీ నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

అయిజ రూరల్, నవంబర్ 30 : విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో ఉన్న వస్తువులు దగ్ధమైన ఘటన గురువారం మండలంలోని బింగిదొడ్డిలో చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గొల్ల నర్సింహులు బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైలానికి వెళ్లారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున విద్యుత్‌షార్ట్‌తో మంటలు చెలరేగాయి. గమనించిన ప్రజలు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఫ్రిడ్జ్, ఎల్ఈడీ టీవీ, బట్టలు, ఫ్రిడ్జ్ ఇతర సామగ్రి పూర్తిగా కాలి దగ్ధమయ్యాయి.